www.methukuseema news

Methuku Seema

# మెతుకు సీమ

నిత్యం - ప్రజల పక్షం

తెలుగు డిజిటల్ దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి :01 | సంచిక :10 | మంగళవారం | 03 డిసెంబర్ 2024




Published from : Hyderabad,Sanagareddy

పేజీలు :04 వేల : 5.00

# ఏడాదిలోనే వైద్యశాఖలో 14 వేల పోస్టులు








- భర్తీ చేయడం స్వతంత్ర భారతంలో ఇదే తొలిసారి
- త్వరలో మరో 6500 మందిని నియమిస్తాం
- పోటీ పరీక్షలను వాయిదా వేసేందుకు కొన్ని శక్తులు ప్రయత్నించాయి
- రాష్ట్ర ప్రభుత్వంపై చేస్తున్న విష ప్రచారాన్ని తిప్పి కొట్టాలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు

హైదరాబాద్,డిసెంబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : గడిచిన పదేళ్లలో తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని, గత వైఫల్యాలను సరిదిద్దుకుంటూ ప్రజా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలో చేసిన పనులను గమనిస్తే భవిష్యత్తులో ఎలాంటి ఆలోచనలతో ముందుకు వెళతామో అర్థమవుతుందని అన్నారు. తెలంగాణ చరిత్ర, సంస్కృతిని ప్రపంచానికి చాటేలా 7, 8, 9 తేదీల్లో తెలంగాణ అవతరణ ఉత్సవాలు, మొదటి సంవత్సర విజయోత్సవాలను నిర్వహిస్తున్నామని వివరించారు. నెక్లెస్ రోడ్డులో ఆ మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహించే తెలంగాణ కార్నివాల్‌లో అందరూ పాల్గొని ఆస్వాదించాలని ముఖ్యమంత్రి గారు పిలుపునిచ్చారు. ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఎన్టీఆర్ మార్గ్, హెచ్ఎండీఏ గ్రౌండ్స్‌లో నిర్వహించిన ఆరోగ్య ఉత్సవాల్లో ముఖ్యమంత్రి గారు, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క గారు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గారు, రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్, ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. రాష్ట్రంలో 16 నర్సింగ్ కాలేజీలు, 28 ప్రభుత్వ పారా మెడికల్ కాలేజీలను వేదిక నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా తెలంగాణలో 32 ట్రాన్స్‌జెండర్ (మైత్రి ట్రాన్స్ క్లినిక్స్) క్లినిక్కులను ఈ వేదిక నుంచి ప్రారంభించారు. కొత్తగా నియమితులైన 422 సివిల్ అసిస్టెంట్ సర్జన్స్, 24 మంది ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్స్‌కు నియామక పత్రాలు అందించారు.అంతకుముందు 200 పైచిలుకు అంబులెన్స్‌లకు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎంగారు మాట్లాడుతూ... ఈ తెలంగాణ సమాజమే మా కుటుంబం అని భావించి అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోపే 50 వేలకు పైగా ఉద్యోగ నియామకాలు పూర్తి చేయడంపై విడమరిచి చెప్పారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను పొలిటికల్ రిహాబిలిటేషన్ సెంటర్‌గా మార్చుదల్చుకోలేదు. అదొక ఉన్నతమైన సంస్థ. అందుకే పూర్తిగా ప్రక్షాళన చేశామని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఏడాదిలో పేదల వైద్యానికి రికార్డు స్థాయిలో 835 కోట్ల రూపాయలు అందించాం. గత ప్రభుత్వం 450 కోట్ల రూపాయలకు మించి ఖర్చు చేయలేదు. అధికారం చేపట్టిన ఏడాదిలోపే వైద్య ఆరోగ్య శాఖలో 14 వేలకు పైచిలుకు నియామకాలు పూర్తి చేయడమే కాకుండా ఆరోగ్య తెలంగాణగా మార్చడానికి సంబంధిత శాఖ మంత్రి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని అభినందించారు.

## కోకాకోలా ప్లాంట్ను ప్రారంభించిన సీఎం




- కోకాకోలా ప్లాంట్ను ప్రారంభించిన సీఎం
- సిద్దిపేట జిల్లా బండ తిమ్మాపూర్ రూ.1000 కోట్లతో ఏర్పాటు
- ప్లాంట్ పరిసరాల్లో కలియదిరిగిన ముఖ్యమంత్రి రేవంత్

సిద్దిపేట,డిసెంబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : హిందుస్థాన్ కోకా–కోలా బెవరేజెస్ కంపెనీ సిద్ధిపేట జిల్లా బండతిమ్మాపూర్‌లోని ఫుడ్ ప్రాసెసింగ్ పార్క్‌లో రూ. 1000 కోట్ల కొత్తగా నిర్మించిన కోకాకోలా కంపెనీని గ్రీన్ ఫీల్డ్ ప్లాంట్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ తో కలిసి ప్లాంట్‌కు ప్రారంభోత్సవం చేశారు. తర్వాత ప్లాంట్ ప్రొడక్షన్ విభాగాన్ని సందర్శించి బటన్ నొక్కి ఉత్పత్తిని ప్రారంభించడంతో పాటు ప్లాంట్‌లో కోకా–కోలా ఉత్పత్తి విధానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టి జి ఐ ఐ సి చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, ఎచ్ సి సి బి సీఈవో జాన్ పావ్లో రోడ్రిగేతో పాటు పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.






## మహారాష్ట్రలో నూతన ప్రభుత్వ ఏర్పాటు




- ఫలితాలు వచ్చిన 9 రోజుల తర్వాత ప్రభుత్వ ఏర్పాటు దిశగా కదలిక
- సీఎం పదవి అంశం కారణంగా ప్రభుత్వ ఏర్పాటు ఆలస్యం
- బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీస్ సీఎంగా దాదాపుగా ఖరారు

మహారాష్ట్ర,డిసెంబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అధికార మహాయుతి కూటమి భారీ విజయం సాధించినప్పటికీ, సీఎం పదవి ఎవరు చేపట్టాలన్న అంశం కారణంగా ప్రభుత్వ ఏర్పాటు ఆలస్యమైంది. దీనిపై బీజేపీ హైకమాండ్ దృష్టి 2 లో..

## రంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

- చేవెళ్ల మండలం ఆలూరు స్టేజీ వద్ద లారీ బీభత్సం
- కూరగాయల వ్యాపారుల పైకి దూసుకెళ్లిన లారీ
- ఏడుగురి పరిస్థితి విషమం



రంగారెడ్డి,డిసెంబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : రంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తెలంగాణలోని చేవెళ్ల మండలం ఆలూరు స్టేజీ వద్ద ఓ లారీ బీభత్సం సృష్టించింది. ఈ ఘటనలో ఆరుగురు మృతి చెందగా, పలువురికి గాయాలయ్యాయి. మిగతా 2 లో..

## నన్ను కాల్చి చంపినా వారి తరఫునే మాట్లాడుతాను

- సీఎం తన సైకో రౌడీ కుట్రలను బంద్ చేయాలన్న బీఆర్ఎస్ నేత
- గురుకులాల్లో టాయిలెట్లు బాగా లేవని, కుళ్లిన కూరగాయలతో భోజనం పెడుతున్నారని ఆగ్రహం
- విద్యార్థులకు మంచి టీచర్లను పెట్టకుంటే ఎలా అని నిలదీత




హైదరాబాద్,డిసెంబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనపై ఎన్ని కేసులు పెట్టినా... చివరకు తనను కాల్చి చంపినా కూడా పేదల పక్షానే మాట్లాడుతానని బీఆర్ఎస్ నేత మిగతా 2 లో..

# మహారాష్ట్రలో నూతన ప్రభుత్వ ఏర్పాటు

సారించడంతో... మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు వచ్చిన తొమ్మిది రోజుల తర్వాత ప్రభుత్వ ఏర్పాటు ఓ కొలిక్కి రానుంది. ఈ క్రమంలో బీజేపీ అధిష్ఠానం ఇద్దరు పరిశీలకులను నియమించింది.మహారాష్ట్ర బీజేపీ ఎల్పీ పరిశీలకులుగా కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీలను ప్రకటించారు. వీరిద్దరూ ముంబయి వెళ్లి మహారాష్ట్ర నూతన ప్రభుత్వ ఏర్పాటును పర్యవేక్షించనున్నారు. మహా సీఎంగా దేవేంద్ర ఫడ్నవీస్ దాదాపుగా ఖరారైనట్టే. నూతన సీఎం బీజేపీ ముఖ్యమంత్రి ఏక్ నాథ్ షిండే, ఎన్సీపీ అధ్యక్షుడు అజిత్ పవార్ ఇప్పటికే తమ వైఖరి వెల్లడించారు. ఈ నేపథ్యంలో, ఫడ్నవీస్ పేరును ప్రకటించడం లాంఛనమే. గురువారం నాడు ప్రమాణస్వీకారోత్సం ఉంటుందని సమాచారం. ముంబయిలోని ఆజాద్ మైదాన్ లో ఆ మేరకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. మహారాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు చంద్రశేఖర్ భవాంకులే, బీజేపీ ఎమ్మెల్సీ ప్రవీణ్ దరేకర్ ప్రమాణ స్వీకార కార్యక్రమ ఏర్పాట్లను నేడు పరిశీలించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ జాతీయస్థాయి అగ్రనేతలు, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరవుతారని తెలుస్తోంది.

# రంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

ఉంది. హైదరాబాద్–బీజాపూర్ రోడ్డు పక్కన దాదాపు 50 మంది కూరగాయలు విక్రయిస్తుండగా లారీ వారి మీదకు దూసుకెళ్లింది. లారీ తమ వైపుకు దూసుకు రావడం చూసిన కూరగాయల విక్రయదారులు అక్కడి నుంచి పరుగు పెట్టారు.అయితే వేగంగా వచ్చిన లారీ పలువురు పైనుంచి దూసుకెళ్లింది. ఆ తర్వాత ఓ చెట్టును ఢీకొట్టి నిలిచిపోయింది. లారీ డ్రైవర్ క్యాబిన్‌లో ఇరుక్కుపోయాడు. లారీ ఎంత వేగంతో వస్తుందంటే... ఆ వేగానికి అది ఢీకొట్టిన చెట్టు కూడా కూలిపోయింది. ఈ ప్రమాదంలో గాయపడిన వారిని చేవెళ్ల ఆసుపత్రికి తరలించారు. దాదాపు వంద మీటర్ల దూరం నుంచే లారీ అదుపు తప్పిన విషయాన్ని గుర్తించిన కూరగాయల వ్యాపారులు పరుగు పెట్టారు. కానీ కొంతమంది మృత్యువాత పడ్డారు.

# నన్ను కాల్చి చంపినా వారి తరఫునే మాట్లాడుతాను

అన్నారు. సీఎం తన సైకో రౌడీ కుట్రలను బంద్ చేసి పరిపాలనపై దృష్టి సారించాలన్నారు. బీఆర్ఎస్ గురుకుల బాట కార్యక్రమం నేపథ్యంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో ఆయన తీవ్రంగా స్పందించారు. గురుకులాల్లో టాయిలెట్లు బాగా లేవని, కుళ్లిన కూరగాయలతో పిల్లలకు భోజనం పెడుతున్నారని, యూనిఫామ్స్ లేకుండా, బెడ్లు, బూట్లు లేకుండా విద్యార్థులు ఎలా చదువుకోగలరని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలకు దమ్ముంటే తమ బంగ్లాల నుంచి బయటకు వచ్చి గురుకుల పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లి చూడాలన్నారు. ప్రతిభావంతులైన విద్యార్థులను పరీక్షల ద్వారా ఎంపిక చేసి... వారికి సరైన ఉపాధ్యాయులను ఇవ్వకుంటే ఎలా? అన్నారు. ఇంగ్లీష్ మీడియం స్కూళ్లలో కూడా పిల్లలు ఇంగ్లీష్ మాట్లాడలేని పరిస్థితి ఉందని విమర్శించారు. తనను ఏం చేసినా తాను మాత్రం నోరు లేని పేద బిడ్డల పక్షాన నిలబడతానన్నారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన స్క్రిప్ట్ ప్రకారం మతిస్థిమితం లేని మంత్రులు, ఎమ్మెల్యేలు, మరెందరో చిల్లరమూకలు తనపై దాడి చేస్తున్నారని, కానీ తాను బెదిరే వ్యక్తిని కాదన్నారు. పోలీసులతో అడ్డుకున్నంత మాత్రాన తమ గురుకుల బాట కార్యక్రమం ఆగదన్నారు. గురుకులాల్లోని వాస్తవాలను ఎందుకు దాచి పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సరికొత్తగా తెలంగాణ తల్లి విగ్రహం తయారీ



హైదరాబాద్,డిసెంబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణ సచివాలయంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతిష్టించబోతున్న తెలంగాణ తల్లి విగ్రహం హైదరాబాద్ నగర శివార్లలలో రేడి అవుతోంది. దీన్ని అత్యంత గోప్యంగా డిజైన్ చేపిస్తోంది..పెద్ద అంబర్ పేట గండి చేరువు దగ్గరలోని ఓ శిల్పి దీన్ని తయారు చేస్తున్నారు.. తెలంగాణ సచివాలయం ముందు దీని కోసం ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమి పూజ చేశారు. డిసెంబర్ 9 న ఆవిష్కరించడానికి రేడి అవుతున్నారు.. దీనిపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు సీఎం%ౌ%ఈ ఏడాది ఫిబ్రవరి 4న కేబిటనేట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు ప్రభుత్వం చేసిన ప్రకటన. డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయంలో ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం ఉన్న తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో కొత్తగా రూపొందిస్తున్న తెలంగాణ తల్లి విగ్రహంపై స్పెషల్ గా ఫోకస్ చేస్తుంది సర్కార్.. దీని కోసం స్వయంగా శిల్పులతో రేవంత్ సమావేశాలు నిర్వహించారు. దాని తర్వాత డిజైన్ ను ఫైనల్ చేశారు.. సగటు తెలంగాణ మహిళ రూపంలో తెలంగాణ తల్లి ఉండనున్నట్లుగా విగ్రహనికి సంబంధించి అన్ని భాధ్యతలు చూస్తున్న ఓ మంత్రి టివి9 తెలుగు తో వివరాలు వెల్లడించారు. తెలంగాణ వ్యవసాయం, బతుకమ్మ, శ్రమ జీవనం, పోరాటం, ఇలా అన్ని సందేశాలు ఇచ్చే విధంగా తెలంగాణ తల్లి విగ్రహన్ని రూపోందిస్తున్నట్లు తెలిపారు. దీని కోసం ఇప్పటికే సీఎం రెండు మూడు సార్లు ఏవరికీ చేప్పకుండా విగ్రహం తయారు చేస్తున్న ప్రాంతానికి వెళ్లి పరిశీలించినట్లు చెప్పారు.ఇక తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయబోయే ప్రదేశంలో పెద్ద ఫౌంటైన్‌ను, రాత్రికాగానే లేజర్ ఫౌంటైన్ ను ఏర్పాటు చేయనున్నారు. దీన్ని ట్యాంక్ బండ్ పైకి, ఎన్టీఆర్ మార్గ్ లోకి వచ్చే సందర్శకులకు సైతం అనుమతి ఇవ్వనున్నారు.. ఇప్పుడు పెట్టబోయే విగ్రహం కోసం సాదరణ సందర్శకుల కోసం ప్రత్యేక గేటును కూడ ఏర్పాటు చేయనున్నారు. అయితే.. ప్రస్తుతం సర్కార్ ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహిస్తుంది.. డిసెంబర్ 9వ తేదీ వరకు ఉత్సవాలు కొనసాగనున్నాయి..డిసెంబరు 9వ తేదీన కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా.. సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించనున్నారు. సోనియా గాంధీ జన్మదినంతో పాటు ప్రజా పాలన ఏడాది విజయోత్సవాలను ఘనంగా నిర్వహించేలా రేవంత్ రెడ్డి సర్కార్ ప్లాన్ చేసింది.

# ప్రియుడి మోజులో భార్యల కిరాతకం..

## స్కెచ్ వేసి మరీ భర్తల హతం





హైదరాబాద్,డిసెంబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : ఈ నెల 7న వెల్దండ మండలం ఎంజీ తండాలో వివాహేతర సంబందానికి అడ్డుగా ఉన్నాడని ప్రేమించి పెళ్లి చేసుకున్న భర్తను ప్రియుడు, మరో వ్యక్తితో కలిసి భార్య హత మార్చింది. ఎంజీ కాలనీ తండాకు చెందిన రాజు, హిమబిందు తొమ్మిదేళ్ల క్రితం ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. ఏడాది కాలంగా హిమబిందు మహేశ్వరం మండలం కళ్లెంచెరువు తండాకు చెందిన చంటితో వివాహేతర సంబంధం...ప్రియుడి మోజులో పడి భర్తలను హత్యలు చేస్తున్న ఘటనలు కలకలం రేపుతున్నాయి. నాగర్ కర్నూల్ జిల్లాలో ఒక్క నెలలోనే ఈ తరహా ఘటనలో ముగ్గురు భర్తలు ప్రాణాలు కోల్పోయారు. వివాహేతర బంధాలకు అడ్డు వస్తున్నారని పక్క స్కెచ్ వేసి మరి భర్తలను కిరాతకంగా హత్యలు చేస్తున్నారు. దాంపత్య జీవితం అర్థమే మారుస్తూ%ౌ% కుటుంబాలను ఆగం చేస్తున్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో వివాహేతర సంబంధాలు కుటుంబాల్లో చీకటి నింపుతున్నాయి. ప్రియుడి మోజులో పడి కట్టుకున్న భర్త జీవితాన్నే కలారాస్తున్నారు భార్యలు. ఒకటి కాదు రెండు కాదు ఒక్క నెలలోనే ముగ్గురు భర్తలు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఇందులో ప్రేమ వివాహాలు సైతం అతీతం కాకపోవడం ఆశ్చర్యకరంగా మారింది. పచ్చని కాపురల్లో ఈ వివాహేతర సంబంధాలు చిచ్చుపెట్టిన అమాయక భర్తలు ప్రాణాలు బలిగొంటున్నాయి. ఈ నెల 7న వెల్దండ మండలం ఎంజీ తండాలో వివాహేతర సంబందానికి అడ్డుగా ఉన్నాడని ప్రేమించి పెళ్లి చేసుకున్న భర్తను ప్రియుడు, మరో వ్యక్తితో కలిసి భార్య హత మార్చింది. ఎంజీ కాలనీ తండాకు చెందిన రాజు, హిమబిందు తొమ్మిదేళ్ల క్రితం ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. ఏడాది కాలంగా హిమబిందు మహేశ్వరం మండలం కళ్లెంచెరువు తండాకు చెందిన చంటితో వివాహేతర సంబంధం కొనసాగిస్తుంది. ఇదే క్రమంలో తమ బంధానికి అడ్డుగా ఉన్నాడని భర్తను హతమార్చాలని నిర్ణయించుకుంది. ఆమె ప్రియుడు చంటి, అతడి స్నేహితుడు రాకేష్ సహాయంతో ఈనెల 7వ తేదీ అర్ధరాత్రి ఎంజీకాలనీ తండాలో వ్యవసాయ పొలంలో నిద్రిస్తున్న రాజును సుత్తితో తలపై మోది కిరాతకంగా హతమార్చారు. ఈ నెల10న తిమ్మాజిపేట మండలం రాళ్ల చెరువు తండాలో తోడబుట్టిన అన్న భార్యతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు తమ్ముడు. అంతటితో ఆగకుండా ఆ చీకటి బంధానికి అడ్డుగా ఉన్నాడని అన్నను తమ్ముడి హత్య చేసిన సంఘటన కలకలం రేపింది. రాళ్ల చెరువు తండాకు చెందిన సభావత్ శ్రీను (40), గోపాల్ అన్నదమ్ముళ్లు. కొంతకాలంగా జులాయిగా తిరుగుతున్న గోపాల్.. తన అన్న భార్య శాంతితో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. విషయం తెలుసుకున్న శ్రీను వారిద్దరిని మందలించాడు. ఈ క్రమంలో తమకు అడ్డుగా ఉన్న శ్రీనును ఎలాగైనా హతమార్చాలని పథకం రచించారు. శనివారం రాత్రి ఇంట్లో నిద్రిస్తున్న శ్రీను తలపై గోపాల్ సభావత్ శ్రీను కర్రతో బలంగా కొట్టి హతమార్చాడు. ఎవరికి అనుమానం రాకుండా అదే తండాలో నివాసముంటున్న తన అత్తగారి ఇంటి ఎదుట మృతదేహాన్ని పడేసి వెళ్లిపోయాడు. ఇక నాగర్ కర్నూల్ జిల్లా బిజినేపల్లి ఎంపీడీవో కార్యాలయ అటెండర్ చింతల పల్లి జగదీశ్ (35)ఈ నెల 24న దారుణ హత్యకు గురయ్యాడు. అల్లీపూర్ శివారులోని కెఎల్ఐ కాల్వలో జగదీష్ మృత దేహం బయటపడగా, పోలీసులు కేసును సీరియస్ గా తీసుకుని విచారణ ప్రారంభించారు. భార్య కీర్తి తన ప్రియుడు నాగరాజుతో పాటు అతని స్నేహితులతో కలిసి దాడిచేసి హతమార్చినట్లు విచారణలో తేలింది. హత్యోదంతంలో పోలీసులు కొత్తకోణం వెలుగులోకి తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. చెట్టు కల్లులో మత్తు పదార్థం వాడి భర్త హత్యకు పథకం రచించారు. గుడ్లనర్వ గ్రామానికి చెందిన ప్రియుడి నాగరాజుతో పాటు భార్య తల్లి, తమ్ముడు సైతం హత్యోదంతంలో చేతులు కలిపారు. కల్లులో మత్తుమందు కలిపి జగదీశ్ చేత తాగించారు. జగదీష్ స్పృహ కోల్పోయిన తర్వాత కారులో తూడుకుర్తి గ్రామ శివారులోని జగదీష్ వ్యవసాయ బావి వద్దకు తీసుకెళ్లారు.మొదట అక్కడే కరెంట్ షాక్ తో చంపాలని భావించారు. సమయానికి కరెంట్ లేకపోవడంతో ప్లాన్ మార్చారు. కాల్వలో తోసేశారు%ౌ% అంతటితో ఆగకుండా జగదీష్ ను నీళ్లలో ముంచి దారుణంగా హతమార్చారు. జరిగిన మూడు ఘటనల్లో స్వయంగా భర్త హత్యలో నేరుగా పాత్రదారులయ్యారు భార్యలు. మళ్ళీ ఏమి ఎరగనట్లు అయ్యో నా మొగుడిని హత్య చేశారని నటించడం గమనార్హం. ఇక ప్రియుడి మోజులో పడి కట్టుకున్న భర్తను హత్య చేసి%ౌ% జీవితాన్ని చీకటి చేసుకున్నారు ఈ మహిళామణులు.

# తెలంగాణ సంక్షేమ కార్యక్రమాలు.. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలవుతున్నాయా?



హైదరాబాద్,డిసెంబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణ రాష్ట్రంలో అమలవుతోన్న సంక్షేమ కార్యక్రమాలు దేశంలోని బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైనా అమలవుతున్నాయా అంటూ కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రశ్నించారు. ఉనికిని కాపాడుకునేందుకే ఏడాది కాంగ్రెస్ పాలనపై బీజేపీ.. చార్జిషీటును విడుదల చేసిందన్నారు. పంటల మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించని బీజేపీ.. రైతుల గురించి మాట్లాడుతుందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసినట్లుగా బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైనా రైతులకు రుణమాఫీని అమలు చేశారా.. అని నిలదీశారు.

# బిజెపి నూతన బూత్ కమిటీ నియామకం



కౌడిపల్లి ,డిసెంబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : నాగస్సాంపల్లి 128 బిజెపి నూతన బూత్ కమిటీ ల నియామకం ఈరోజు కౌడిపల్లి మండలం బిజెపి నూతన బూత్ కమిటీలను ,వేయడం జరుగుతుంది.అందులో భాగంగా నిన్న నాగస్సాంపల్లి 128 బూత్ అధ్యక్షులుగా వది శేఖర్ ముదిరాజ్,ని,కార్యదర్శిగావది గణేష్ , వాట్సాప్ ప్రముఖ్ ప్రవీణ్ లాభర్ది ప్రముఖ్ ప్రసాద్,మనకి బాత్ ప్రముఖ్ శ్మనోహర్,బి ఎల్ ఏ బిక్షపథి, లడ్డు, భగవంత్, శంకర్, ప్రవీణ్, లావణ్య, లష్మినారాయణ కమిటీ సభ్యులగా నియమించడం జరిగింది. మండలం అధ్యక్షులు రాకేష్,బీజేపీ నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

---

# అక్షయపాత్ర భోజనం బాగుండడం లేదని జిల్లా కలెక్టర్ కి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం





సంగారెడ్డి,డిసెంబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఉన్న జెడ్ పి హెచ్ ఎస్ బాలురుల పాఠశాలలో అక్షయపాత్ర భోజనాన్ని పరిశీలిస్తున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూలి భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ ఎన్ ఐ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల బాయ్స్ లో ఎస్ఎఫ్ఐ నాయకులు అక్షయపాత్ర భోజనాన్ని పరిశీలించి జిల్లా కలెక్టర్ కి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అక్షయపాత్ర భోజనం విద్యార్థులకు నాణ్యతంగా భోజనం పెట్టలేకపోతున్నారు. ఉడికి ఉడకని పప్పు అలాగే కూరగాయలు కోయకుండానే వంట చేసి పెడుతున్న పరిస్థితి అక్షయపాత్ర లో ఉంది. విద్యార్థులు అక్షయపాత్ర భోజనం బాగోలేదని చాలామంది విద్యార్థులు తినలేకపోయారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు గోవర్ధన్ గౌడ్ , నవీన్,శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

---

# కెసిఆర్ సినిమాకు వివిధ గ్రామాల ప్రజల అపూర్వ ఆదరణ



గుమ్మడిదల,డిసెంబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : కెసిఆర్ పాలనలో చేసిన అభివృద్ధి సినిమా రూపంలో తీసి ప్రజలకు కండ్లకు కట్టినట్లు దర్శకులు నిర్మాత రాకింగ్ రాకేష్ చూపించారు. నాటి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించి గత ఆంధ్ర పాలకుల నుండి విముక్తి కోసం ఎన్నో ప్రాణత్యాగాలు చేసినప్పటి జ్ఞాపకాలను గుర్తు చేశారు తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం 10 సంవత్సరాలు పాటు తెలంగాణ రాష్ట్ర సమితి పేరుతో కెసిఆర్ ముఖ్యమంత్రి గా పాలించి రాష్ట్రాన్ని వివిధ స్థాయిల్లో అభివృద్ధి చేసిన తీరును రాష్ట్ర ప్రజలకు సినిమా రూపంలో వీక్షించడానికి నిర్మాత రాకింగ్ రాకేష్ ఓన్ చేసుకుని విడుదల చేశారు సోమవారం గుమ్మడిదల శ్రీవెంకటేశ్వర థియేటర్ లో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి సొంత ఖర్చుతో మూడు రోజులపాటు మండల ప్రజలు ఉచితంగా వీక్షించాలని తెలిపారు ఈ సినిమా ప్రారంభోత్సవానికి పటాన్చెరు నియోజకవర్గ నాయకులు ఆదర్శ్ రెడ్డి, కొలను బాల్ రెడ్డి, జి వెంకటేశం గౌడ్, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి,తుపాకుల రాజు, తో పాటు పలువురు ఉద్యమకారులు పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొని ప్రారంభించారు ఈ సందర్భంగా చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను మరిచిపోయారని విమర్శించారు అందుకే రాష్ట్ర ప్రజలు ఎన్నికలు ఎప్పుడు వస్తాయా అంటూ ఎదురు చూస్తూ కాలం గడుపుతున్నారని అన్నారు కార్యక్రమంలో వివిధ గ్రామాల తాజా మాజీ సర్పంచులు ఎంపీటీసీలు పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజలు కేసీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

---

# అద్వాన్నంగా మారిన రోడ్డకు సొంత నిధులతో మరమ్మత్తులు



రాయికోడ్,డిసెంబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం రాయికోడ్ మండల పరిధిలోని సింగితం నుండి కోడూరు వరకు గల రోడ్డు పూర్తిగా పాడై అద్వాన్నంగా మారి రాకపోకలు సాగించడానికి వీలు లేకుండా మారింది.నిత్యం ఎంతోమంది,ప్రజలు,విద్యార్థులు ఈ గ్రామాలనుండి ప్రయాణం కొనసాగిస్తారు రోడ్డు ఈ విదంగా మారడంవలన సరైన రవాణా సౌకర్యం లేకుండా పోయింది. ఈ నాలుగు గ్రామాల, కోడూరు, హస్నాబాద్, ఔరంగానగర్, ఎంకెపల్లి ప్రజల ఇబ్బందులను గుర్తించి తమ సొంత నిధులతో సుమారు 5-6 కిలోమీటర్ల మేర రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చి మరమ్మత్తులు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలలో మరమ్మత్తులు చేయించిన హస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏడాకులపల్లి మోహన్,ఉపాధ్యక్షులు ఆకుల రవీందర్, యస్ ఆనంద్, వై అంజయ్య, క్యాసారం క్రిష్ణ, జేసీబీ సేటు పైజల్, ఔరంగానగర్ యువనాయకులు పెద్దగొల్ల నవీన్,ఇ క్రిష్ణ, సిహెచ్ శ్రీనివాస్,ఎల్ జైపాల్, ఎస్ రమేష్ పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్ అడ్మిషన్లను సద్వినియోగం చేసుకోండి





హత్నూర,డిసెంబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని దౌల్తాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓపెన్ స్కూల్ ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ప్రధానోపాధ్యాయులు కంద్రప్ప ఒక ప్రక్కనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చదువు మధ్యలో ఆపేసిన వారికి ఓపెన్ టెన్త్ ఇంటర్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. డిసెంబర్ 12న చివరి తేదీ కావడంతో మండలంలో ఉన్నటువంటి యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ ఓపెన్ టెన్త్ ఇంటర్ సర్టిఫికెట్ల వల్ల పరిశ్రమల్లో పనిచేయుటకు గృహ నిర్మాణం గూర్చి బ్యాంకులలో లోను కోసం అంతేకాకుండా ఆటో ట్రాక్టర్ వివిధ ఫోర్ వీలర్ డ్రైవింగ్ లైసెన్స్ ల గూర్చి అనేకమైన ప్రయోజనాలు ఉంటాయని ఒక ప్రకటనలో తెలిపారు.

---

# డీఎస్సీ 24 నూతన ఉపాధ్యాయుల వేతనాల బిల్లుల విషయంలో అవినీతికి అవకాశం ఇవ్వరాదు

**టి ఎస్ యూ టి ఎఫ్ డిమాండ్**



నారాయణఖేడ్,డిసెంబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో డీఎస్సీ 2024 నూతన ఉపాధ్యాయుల వేతన బిల్లులు మంజూరు విషయంలో ఎలాంటి అవినీతికి అవకాశం ఇవ్వరాదని నారాయణఖేడ్ సబ్ ట్రెజరీ అధికారి మోతిరం గారిని కలిసి మెమోరాండం ఇవ్వగా వారు బిల్లుల మంజూరు విషయంలో ఎలాంటి జాప్యం జరగదని తాము ఎవరిని డబ్బులు అడగలేదని వివరణ ఇచ్చారు. నూతన ఉపాధ్యాయులు తమ వేతన బిల్లుల విషయమై ఎవరికి ఎలాంటి రుసుములు చెల్లించుకోవాల్సిన అవసరం లేదని ఇప్పటికే చెల్లించిన వారు వాపస్ తీసుకోవాలని కోరుతున్నాం.ట్రెజరీ అధికారులను కలిసిన వారిలో టీఎస్ యు టి ఎఫ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అశోక్, ఉపాధ్యక్షులు కాశీనాథ్ జాదవ్, జిల్లా కార్యదర్శి మడుపతి నరేష్, మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హరి సింగ్, శ్రీరామ్ నాయక్, రాములు, రవీందర్, రాజ్ కుమార్, తదితరులు ఉన్నారు.

---

# సంగారెడ్డి ఆసుపత్రిలో మైత్రి ట్రాన్స్ క్లినిక్ ఏర్పాటు

**మైత్రి ట్రాన్స్ క్లినిక్ ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం - జిల్లా కలెక్టర్ క్రాంతివల్లూరు**







సంగారెడ్డి,డిసెంబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : ట్రాన్స్ జెండర్ ల ఆరోగ్య సమస్యల పరిష్కారం కోసం మైత్రి ట్రాన్స్ క్లినిక్లు ఏర్పాటు చేయడం అర్షించదగ్గ విషయమని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలం పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల లో భాగంగా సోమవారం ఆరోగ్య దినోత్సవం కార్యక్రమం ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, హైదరాబాద్ నుండి వర్చువల్ విధానం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా నర్సింగ్ కాలేజీలు, ట్రాన్స్ జెండర్ క్లినిక్ లు ప్రారంభించిన సందర్భంగా సంగారెడ్డి మెడికల్ కళాశాల నుండి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పాల్గొన్నారు. సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో మైత్రి ట్రాన్స్ క్లినిక్ (ట్రాన్స్ జెండర్ క్లినిక్ ) ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ట్రాన్స్ క్లినిక్ పేరుతో ట్రాన్స్ జెండర్ క్లినిక్ ను ప్రారంభించడం జరిగింది. ట్రాంజెండర్స్ కు వైద్య సేవలు ఎప్పటికీ అందుబాటులో ఉంటాయని తెలిపారు . ప్రతి గురువారం ఓపి సేవలు వారికి అందుబాటులో ఉంటాయని, ఓ పి విభాగంలో ఒక మెడికల్ ఆఫీసర్, ఒక కౌన్సిలర్లు ను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.నర్సింగ్ సేవలు ను గూర్చి ప్రస్తావిస్తూ వైద్య విభాగంలో నర్సింగ్ సేవలు చాలా ముఖ్యమైనవని అన్నారు . కేరళ,ఇతర రాష్ట్రాల నుండి వచ్చి తెలంగాణలో నర్సింగ్ కోర్సులు అభ్యసించే వారు చాలామంది ఉన్నారు ఆపరేషన్ జరిగినప్పుడు డాక్టర్ కు సహాయకునిగా సేవలు అందిస్తారని , ఆపరేషన్ జరిగిన తర్వాత పేషెంట్ త్వరగా కోలుకోవాలనే విధంగా నర్సింగ్ సేవలు అందిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా వైద్య అధికారి గాయత్రి, వైద్య కళాశాల ప్రిన్సిపల్ సుధా మాధురి ,జిల్లా సంక్షేమ అధికారి వసంతకుమారి, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ అనిల్ కుమార్, ట్రాన్స్ జెండర్ లప్లీ టీం, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

Printed,Published and owned by baindla Srinivas,Madava nagar,Sangareddy-502001,Telangana State,
Phone No. 9032793832 Mail id:methukuseemanews@gmail.com